# రామన్న గెలుపుతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి
- బీఆర్ఎస్ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం



బిజ్వారంలో వృద్ధురాలికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఊట్కూర్, నవంబర్ 15 : మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తిరిగి విజయం సాధిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్య రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని బిజ్వారం గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చిట్టెం చేసిన కృషిని గ్రామస్తులకు వివరిస్తూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేశారని తెలిపారు. 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు నిరంతరం కొనసాగాలంటే కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ ప్రభు త్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అలాగే ఊట్కూర్, త్రి ప్రాస్‌పల్లిలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్ , సర్పంచులు సూర్య ప్రకా శ్‌రెడ్డి, సుమంగళ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రవికుమార్, కోరం పద్మ, బీఆర్ఎస్ నాయకులు అరవింద్ కుమార్, వెంకటేశ్ గౌడ్, తరుణ్ రెడ్డి, ఒబేదుర్ రహిమాన్, శివరామరాజు, వడ్ల మొనప్ప, సమీఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాళ్ల ఊరేగింపు



బొడ్రాళ్ల ఊరేగింపులో పాల్గొన్న పట్టణ ప్రముఖులు

అమరచింత, నవంబర్ 15 : పట్టణంలో బొడ్రాళ్ల (నా భిల) ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా రెండోవ రోజు బుధవారం వేదపండితులు భువన చంద్రచార్యులు, సాకేత రామాచార్యలు, ప్రసాద్‌చర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోత్సరణలు, భాజాభజంత్రీల మధ్య బొడ్రాళ్ల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు రాగి పాత్రల్లో జలాలు తెచ్చి బొడ్రాళ్లకు పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ ఆడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి సతీసమేతంగా పూజల్లో పాల్గొనారు. అంతకు ముందు వేదపండితులు యాగశాలలో ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రమేశ్, కృష్ణమూర్తి, వెంక ట్యేర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), నవంబర్ 15: చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గొల్ల సుధాకర్ తల్లి మణెమ్మ బుధవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల గ్రామానికి చేరుకొని మణెమ్మ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సిద్ధం

కొత్తకోట, నవంబర్ 15 : పేదలకు తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అమరచింత గ్రామంలో వీటిని తయారు చేస్తారు. అందుకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సాక బాలనారాయణ సుమారు 2 గంటల పాటు మగ్గం వేసి ఈ పట్టు వస్త్రాలను తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్‌రెడ్డి, సంధ్య, శ్రీను పాల్గొన్నారు.

### వైభవంగా బ్రహ్మోత్సవాలు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 15:చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని సప్తగిరులలో కొలువైన కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారికి హంసవాహన సేవ, శాత్తుముర్రై, మంగళ నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు.

## అందరిచూపు బీఆర్ఎస్ వైపు..

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



బిజ్వారంలో వృద్ధురాలికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 15: మండలంలో అందరిచూపు బీఆర్ఎస్‌వైపే ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో వారు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులో పార్టీలోకి చేరేవారికి గులాబీ కండువాలు వేస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తూ, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ ఎస్‌లోకి స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. మండలంలో పార్టీల కతీతం గా సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికే ద క్కుతుందన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఏండ్లుగా వేధిస్తు న్న రోడ్డు విస్తరణ సమస్యను ఎమ్మెల్యే చిట్టెం పరిష్కరించారన్నారు. ఆయన ప్రత్యేక చొరవ తోనే నిధులు పుష్కలంగా తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో ఆత్మకూరు ప్రజల చిర కాల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేరుస్తారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో కారుగుర్తుకు ఓటేసి బీఆర్ ఎస్‌కు భారీ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు, బూత్ స్థాయి ప్రతినిధులు, ముఖ్యనాయకులు హాశిం, రాజ్‌కిరణ్, గోపాల్ యాదవ్, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయం అందించాలి

- బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



మక్తల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ టౌన్, నవంబర్ 15: మక్తల్ నియోజకవర్గంలో చిట్టెం రామన్న హైట్రిక్ విజయం ఖాయమని, నియోజకవర్గ ప్రజలందరూ రామన్న వైపే ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు రాజుల రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమ రేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంతో పాటు మక్తల్ మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ కుల, మత బేధం లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఏమరపాటుగా కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన వారమ వుతామన్నారు. అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. మక్తల్ మండలం వనయకుంట , సోమేశ్వర్ బండ గ్రామాలతో పాటు మక్తల్ పట్టణంలోని 3, 4, 8, 9, 12, 14, 15,16వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేప ట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాధిక, జుట్ల సాగర్, సాదిక్ ,శివారెడ్డి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మాగనూర్ మండలంలో..

మాగనూరు, నవంబర్ 15: మండల కేంద్రం తోపాటు వర్కూర్ తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాగనూరు సర్పంచ్ రాజు బీఆర్ఎస్ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి , పూల రాము, శేఖర్, పల్లె మారెప్ప, అశోక్ గౌడ్, కురువ మారెప్ప, సుల్తాన్, తిప్పిరెడ్డి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 15 : ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు మండలంలోని గుడెబ ల్లూర్, మురహరి దొడ్డి తదితర గ్రామాలలో బుదవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మహదేవమ్మ, దేవేంద్రప్ప, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్ మండలంలో..

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 15: బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపే మక్తల్ అభివృద్ధికి మలుపని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని చిన్నకడ్మూర్, చంద్రఘడ్, కృష్ణంపలి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ మహిళా విభాగం కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు వీధుల్లో తిరుగుతూ వ్యాపారులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుటి వరకు చేసిన అభివృద్ధిని వివరించారు. ఇక ముందు అభివృద్ధి పనులు నిలిచి పోకుండా ఉండాలంటే మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు చింతాల శ్రీనివాసులు గౌడ్, రాంగోపాల్, సుధాకర్, రాజు, వెంకటన్న, కుర్మారెడ్డి, సోములు తదితరులు ఉన్నారు.



అమరచింత మండలంలో..

### నర్వలో..

నర్వ, నవంబర్ 15:మండలంలోని నాగిరెడ్డిపల్లి, రాంపూర్, పాతర్‌చేడ్, కుమార్‌లింగంపల్లి, నర్వ, రాయికోడ్ తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్‌రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంక టేరెడ్డి, అయ్యన్న, లక్ష్మణ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.